5/8/13



శ్రీ నిఖిల తంత్రాలు

శ్రీ పాశుపత మహాతంత్రం

(366 పాశుపత మంత్రాలు-వాటి ప్రయోగ విధానాలు)

AUTOMIC POWER OF PASUPATHAMISSILE

మంత్ర వ్యాఖ్యాత :

శ్రీ స్వామి మధుసూదన సరస్వతి

సహాయకులు :

బ్రహ్మశ్రీ పేరి భాస్కరరాయశర్మ

ఆచార్య హరి శివకుమార్



ప్రకాశకులు : ☎ 246 2565

మోహన పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా

కోటగుమ్మం, రాజమండ్రి-1

కాపీరైట్ 2008 వెల : 72-00




పాశుపత విషయసూచిక

జ్వరపాశుపతాలు

మార్కండేయ పాశుపతాలు

సర్వాంగరోగ నివారణ పాశుపతాలు

శ్రీ శివ పాశుపతాలు



అథర్వణ పాశుపతాలు

366 పాశుపతాలు (ప్రయోగ విధానాలు)

1. వర్ష పాశుపతం :

"నమో రుద్రేభ్యో యే దివి యేషాం వర్షమిషవ స్తేభ్యో మీఢుష్టమాయ నమః

విధానం : పంచామృతాలు, నారికేళ జలం, సమంత్రిత మంత్ర జలంతో రుద్ర సంపుటీకంలో మండలం రోజులు అభిషేకం చేస్తూ బిల్వదళార్చన క్షీరాన్న నివేదన చేయాలి.

ఫలం : తప్పక వర్షం పడుతుంది. వర్షాభావంవల్ల పంటలు ఎండిపోతున్న సమయంలో ఈ ప్రయోగంతో నేను అనేకసార్లు వర్షం పడేలా చేశాను.

జ్వర పాశుపతాలు

2. ఇంద్రాక్షీ పాశుపతం :

"భస్మాయుధాయ విద్మహే రక్తనేత్రాయ ధీమహి తన్నో జ్వరః ప్రచోదయాత్"

విధానం : భస్మాభిషేకం, అష్టపుష్ప – బిల్వపత్రపూజ, మాషచక్ర (మినుములతో వండిన తీయని వంటకం) నివేదన.

3. ముకుటేశ్వరీ పాశుపతం :

"ఓం ముం ముకుటేశ్వరీభ్యామ్ నమః"

విధానం : పైన వ్రాసినట్లే.

4. జ్వరకవచ పాశుపతం :

"ఓం నమో భగవతి వజ్రశృంఖలే హన్తు భక్షతు స్వాదతు అహోరక్తం పిబ,కృపాణేన రక్తాక్షి, రక్తపటే, భస్మాక్షి భస్మలిప్త శరీరే, వజ్రాయుధప్రకర నిచితే, పూర్వాన్దిశం బధ్నాతు, దక్షిణాన్దిశమ్ బధ్నాతు, పశ్చిమాన్దిశమ్ బధ్నాతు, నాగార్థ ధనాయ గృహపతీన్ బధ్నాతు, నాగపటీం బధ్నాతు, యక్షరాక్షస పిశాచాన్ బధ్నాతు, ప్రేత భూత గంధర్వాదయో యేయే కేచిత్ పుత్రికా స్తేభ్యో రక్షతు, ఊర్ధ్వం రక్షతు, అధోరక్షతు, స్వనికాం బధ్నాతు, జలమహాబలే, ఏహ్యేహి, తులోప్టే లోప్టే శతావతీ వజ్రాగ్ని వజ్రప్రకరే, హుం ఫట్, హ్రీం హ్రీం శ్రీం ఫట్, హుం హుం క్రూం ఫం ఫం సర్వగ్రహేభ్యః, సర్వదుష్టోపద్రవేభ్యో హ్రీం, అవశేషేభ్యో మాం రక్షతు."

ఇతీదం కవచం దేవి సురాసుర సుదుర్లభమ్
గ్రహజ్వరాది భూతేషు సర్వకర్మసు యోజయేత్.

విధానం : పైమూడు (2,3,4) జ్వరనివారణ కొరకు ప్రయోగించాలి. వైరస్ జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా, బ్రెయిన్‌ఫీవర్ మొదలైన ఎటువంటి మొండిజ్వరమైనా రోజులు తరబడి బాధిస్తున్నప్పుడు గోమూత్రం ఇల్లంతాచల్లి, జ్వరంతో ఉన్నవ్యక్తిని కూడా గోమూత్రంతో తుడిచి పై మూడు మంత్రాలతో జ్వరాన్ని నివారించవచ్చు. సుదీర్ఘంగా నెలరోజులనుండి బాధిస్తున్న జ్వరాలను కూడా నేను ఈవిధంగా అంతంచేశాను. జ్వరములో పీడకలలూ మొదలగునవన్నీ చక్కబడతాయి.

5. కన్యా పాశుపతం :

"పావీరవీ కన్యా చిత్రాయుస్సరస్వతీ వీరపత్నీ ధియం ధాత్ జ్ఞాభిరచ్ఛిద్రగ్ం శరణగ్ం సజోషా దురాధర్షం గృణతే శర్మయగ్ం సత్"

విధానం : శర్కరాభిషేకం, కరవీర పుష్పపూజ, చక్కెర పొంగలి నివేదన.

ఫలం : ఇష్ట కన్యా ప్రాప్తి. 35 సం॥ వయసు వరకు కూడా వివాహంకాని ఎంతో మంది వరులు ఈ ప్రయోగంతో గృహస్థాశ్రమంలోకి ప్రవేశించారు. దీని వలన ఎన్ని గ్రహదోషాలున్నా తొలగి తప్పక వారికి వివాహం జరుగుతుంది.

6. అఘోర గౌరీ పాశుపతం :

"అఘోరీభ్యోఽథఘోరీభ్యో ఘోరఘోరతరీభ్యః సర్వేభ్యః సర్వశర్వేభ్యో నమస్తే అస్తు రుద్రరూపీభ్యః, అఘోర గౌర్యై నమః

విధానం : పై విధంగా

ఫలం : ఇష్టవరప్రాప్తి. కావలసిన వరుడు లభిస్తాడు. ఏదోషం వలన అయినా సుదీర్ఘకాలం వరకు వివాహంకాని కన్యలకు ఈ ప్రయోగంతో గృహిణులుగా మార్చవచ్చు. భక్తిశ్రద్ధావధానముతో యీ మహామంత్రాన్ని జపించాలి. అటువంటి వారికి గొప్ప ఫలితము లభిస్తుంది.

7. సంతాన పాశుపతం :

"కాణ్డాత్ కాణ్డాత్ ప్రరోహన్తీ పరుషః పరుషః పరి ।
ఏవానో దూర్వే ప్రతను సహస్రేణ శతేనచ ॥"

విధానం : పంచామృత దూర్వోదక అభిషేకం, క్షీరాన్న, అపూప (సత్తుపిండి) నివేదనం, అష్టపుష్పబిల్వపత్ర పూజ. ఈ దివ్య మంత్ర జపము గావించిన తప్పక సంతానం కలుగును.

ఫలం : సంతాన ప్రాప్తి. కడుపు పండలేదని బాధపడుతున్నారా? ఈ మంత్రం మిమ్ముల్ని సంతానవంతులను చేస్తుంది. ఈ పాశుపత మహామంత్రము వలన పైన చెప్పినవన్నీ జరిగి యింకా గ్రహదోషాలేమైనా ఉన్న తొలగిపోతాయి.

8. నవగ్రహ పాశుపతం :

"ఓం హర, క్లీం మహేశ్వర, శ్రీం శూలపాణి, ఐం పినాకధృత్, హ్రీం పశుపతి, గ్లౌం శివ, రం మహాదేవ, హుం ఈశాన, నమః శివాయఫట్; ఓం శ్లీం పశుహుం ఫట్.

విధానం : పంచామృతాభిషేకం, బిల్వపత్ర అష్టపుష్పపూజ, క్షీరాన్న నివేదన.

ఫలం : గ్రహానుకూలత. ఉద్యోగం దొరకడంలేదా ? దారిద్ర్యం మిమ్మల్ని వెంబడిస్తోందా? లేకవచ్చిన డబ్బు నిలవడంలేదా? డబ్బు మంచినీళ్ళులా ఖర్చుఅవుతోందా ? అనారోగ్యంతో బాధపడుతున్నారా? ఎవరూ మీ మాట వినడంలేదా ? అవమానాలపాలవుతున్నారా? ప్రతిరోజూ దెబ్బలు తగులుతున్నాయా ? ఆక్సిడెంట్లు అవుతున్నాయా ? ఇది ఏలినాటి శనిదోషమా? రాహుమహర్దశా దోషమా? కుజదోషమా ? జ్యోతిషుడు ఈవిషయము చెప్పి ఉండకపోవచ్చు. లేదా మీకు ఈవిషయం తెలియకపోవచ్చు అయినా పై సమస్యలలో ఏ ఒక్క సమస్య మిమ్మల్ని బాధిస్తున్నా సరే మీరు నవగ్రహాలను శాంతపరిచే, దారికితెచ్చే పై పాశుపతప్రయోగం చేయండి మీకష్టం తొలగిపోతుంది.

9. నృసింహ పాశుపతం :

"ఓం నమో భగవతే నరసింహాయ హిరణ్యకశిపు వక్షస్థల విదారణాయ, త్రిభువన వ్యాపకాయ, భూతప్రేత పిశాచ శాకినీ డాకినీ కులోన్మూలనాయ, స్తంభోద్భవాయ, సమస్త దోషాన్ హరహర, విసర విసర, పచపచ, హనహన, కంపయ కంపయ, మథ మథ, హ్రీం హ్రీం హ్రీం ఫట్ ఫట్ ఠః ఠః, ఏహ్యేహి రుద్ర అజ్ఞాపయామి స్వాహా; ఓం హ్రీం హ్రీం హ్రీం, హుం హుం హుం ఫట్ స్వాహా".

విధానం : చెరుకురసం, బెల్లం పానకంతో అభిషేకం, ఎఱ్ఱనిపూలతో అర్చన, వడపప్పు పానకం కొబ్బరికాయ నివేదన.

ఫలం : సమస్త భూతప్రేత పిశాచ బాధానివారణ. (తమిళనాడులోని సీర్కాడి అనే చిన్నపట్టణంలో ఉన్న సట్టైనాదర్ మందిరంలో 1 శుక్రవారం రాత్రికి సిద్ధిస్తుంది. అక్కడ వారానికి 1సారి ప్రతి శుక్రవారం రాత్రి 10.30 నుండి 12 గంటల వరకు పూజ జరుగుతుంది. అనేకసార్లు బ్రహ్మరాక్షసాది ప్రత్యక్ష భూతప్రేతసమస్యలు కనిపించినచోట ఈ పాశుపతప్రయోగంతో నేను విజయం సాధించాను. గోదావరిఖనిలోని ఒక ధనవంతుడి సమస్యల నన్నింటికీ నేను ఈ పాశుపతంతో దూరం చేయగలిగాను. (ఆయన నృసింహ మందిరం నిర్మిస్తానని మాట ఇచ్చి-ఇంకా ఆపని చేయలేదు.)

10. భ్రామరీ పాశుపతం :

"ఓం ఆం హ్రీం సౌం ఐం క్లీం హూం సౌః గ్లౌం క్రోం ఏహిఏహి భ్రమరాంబాఏహి సకల జగన్మోహనాయ మోహనాయ సకలాండజ పిండజాన్

భ్రామయ భ్రామయ రాజా ప్రజావశంకరి సంమోహయ సంమోహయ మహామాయే అష్టాదశపీఠ రూపిణి అమల వరలయూం స్ఫుర స్ఫుర ప్రస్ఫుర ప్రస్ఫుర కోటి సూర్యప్రభా భాసురి, చంద్ర జూటీ, మాం రక్ష రక్ష మమ శత్రూన్ భస్మీ కురు భస్మీకురు విశ్వమోహినీ హుం క్లీం హుం హుం ఫట్ స్వాహా"

విధానం : ఖర్జూర ఫల రసాభిషేకం, జమ్మిపత్రిపూజ, మాషచక్ర నివేదన; రాత్రి 9 గంటల నుండి 12 గంటల లోపల దక్షిణ ముఖంగా చేయాలి. శత్రువులు శత్రువుల రూపంతోవస్తే వారిని భౌతికంగా ఎదుర్కోవడం చాలాసులభం కానీ, వారు మిత్రుల రూపంలో, బంధువుల రూపంలోవస్తే! ఎదురుగా తీయగా మాట్లాడుతూ వెనుక గోతులు తవ్వుతూ ఉంటే! ఆవ నూనెతోగాని, నువ్వుల నూనెతోగానీ అఖండ దీపం వెలిగించండి 40 రోజులు నిష్ఠగా రాత్రిపూట ఈ పాశుపత ప్రయోగంచేయండి. మీ శత్రువులంతా నశిస్తారు. ఈ శాత్రవవిజయ మహామంత్రము జపము వలన మిత్ర–ఆప్తరూప శత్రువులు పూర్తిగా నశించి, సాధకుని జీవితమంతా అపూర్వ వైభవముతో ఉండును.

ఫలం : సకల శత్రుబాధా నివారణ.

11. హనుమత్ పాశుపతం :

ఓం నమ ఆశుషేణాయ చాశురథాయ చ నమశ్శూరాయ చావభిన్దతే చ

సంస్పృష్టం ధనముభయం సమాకృతమ్ ।

అస్మభ్యం దత్తాం వరుణశ్చ మన్యుః ।

భియం దధానా హృదయేషు శత్రవః

పరాజితాసో అపనిలయంతామ్ ॥

ఖేం ఖేం హరిమర్కట మర్కటాయ స్వాహా.

విధానం : ఫలం – పైవిధంగానే. (శత్రుసంహారమేకాక ధనప్రాప్తి కూడా కలుగుతుంది.) ఈ మంత్రము మహాశక్తి గలిగినది. హనుమత్ దివ్య దీవెన గలిగి, ధనధాన్యాదులు కలిగి, దీనితో శత్రువులందరూ నశించి, సాధకునకు అన్ని విధాలా ఆనందాన్నిచ్చును.

మార్కండేయ పాశుపతాలు

12. మృతసంజీవనీ పాశుపతం :

"ఓం(హ్రౌం జూం సః ఓం భూర్భువః స్వః ఓం తత్సవితుర్వరేణ్యం త్ర్యంబకం యజామహే భర్గోదేవస్య ధీమహి సుగంధిం పుష్టివర్ధనం ధియోయోనః ప్రచోదయాత్ ఉర్వారుక మివ బంధనాన్ మృత్యోర్ ముక్షీయ మామృతాత్ ఓం స్వః భువః భూః ఓం సః జూం హ్రౌం ఓం.

13. మృతసంజీవనీ మహామృత్యుంజయ పాశుపతం :

"ఓం హ్రౌం ఓం జూం ఓం సః ఓం భూః ఓం భువః ఓం స్వః ఓం త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం ఉర్వారుక మివ బంధనాన్ మృత్యోర్ ముక్షీయ మామృతాత్ ఓం స్వః ఓం భువః ఓం భూః ఓం సః ఓం జూం ఓం హ్రీం.

14. మహామృత్యుంజయ పాశుపతం :

"ఓం హ్రౌం ఓం జూం సః భూర్భువస్సువః త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం ఉర్వారుకమివ బంధనాన్ మృత్యోర్ముక్షీయ మామృతాత్ భూర్భువస్సువరోం జూం సః హౌం ఓం

విధానం : పై మూడు (12,13,14) మార్కండేయ పాశుపతాలు ఏవైనా ఐదురకాల పండ్ల రసాలతో, మూలికారసాలతో అభిషేకిస్తూ, ఉమ్మెత్తపూలతో అర్చిస్తూ, అరటిపండ్లు, కొబ్బరికాయ నివేదిస్తూ 41వరోజు గుమ్మడికాయను బలి ఇవ్వాలి.

ఫలం : అపమృత్యుదోషం, భయంకరమైన రోగాలు నివారించ బడతాయి. విజయవాడలోని అమరా వెంకటేశ్వర్లు అనే డాక్టర్‌గారికి నేను ఈ మంత్రాలతో వైద్యం చేసి, ఆపరేషన్‌కు సిద్ధంగావున్న మూత్రపిండాలు తిరిగి పనిచేసేలా చేశాను. దీని జపము వలన ఎన్నాళ్ల నుండి ఉన్న దీర్ఘరోగాలైనా తప్పక నశించి ఆరోగ్యము కలుగుతుంది.

15. కుబేర పాశుపతం :

"ఓం రాజాధిరాజాయ ప్రసహ్యాసాహినే నమో వయం వైశ్రవణాయ కుర్మహే సమే కామాన్ కామ కామాయ మహ్యం కామేశ్వరో వైశ్రవణో దధాతు కుబేరాయ వైశ్రవణాయ మహారాజాయ నమః ఓం నమో యక్షాయ కుబేరాయ వైశ్రవణాయ ధనధాన్యాధిపతయే ధనధాన్య సమృద్ధిం మే దేహి దాపయ స్వాహా."

విధానం : నారికేళ జలాభిషేకం, దానిమ్మపండ్ల నివేదన, తెల్లని పూలతో అర్చన. (లేదా ఆవునెయ్యి అభిషేకం)

ఫలం : ధనప్రాప్తి. ఈ పాశుపత ప్రయోగంతో నేను అనేకమంది ధనసమస్యలు దూరం చేశాను. ఈ మంత్ర జపమువలన ధనహీనులు కుబేరులై ఉంటారు.

16. సిద్ధ అఘోరాస్త్రం :

"ఓం నమః పశుపతయే ఓం నమో భూతాధిపతయే ఓం నమో రుద్రాధిపతయే ల,ల,ల,ల, ఖడ్గ రావణ, విహర విహర,సరసర, నృత్య నృత్య, శ్మశాన భస్మార్చిత శరీరాయ ఘంటాకపాల మాలాధరాయ వ్యాఘ్రచర్మ పరిధానాయ శశాంక కృత శేఖరాయ కృష్ణసర్ప యజ్ఞోపవీతినే చిలచిల బల బల అనివర్తకపాలినే హనహన భూతాం స్త్రాసయ-త్రాసయ మండల మధ్యే ఫట్ రుద్రాంశేన శమయ,శమయ ప్రవేశయ ప్రవేశయ, ఆవేశయ ఆవేశయ చండాసిధరాధిపతి రుద్రోజ్ఞాపయతి స్వాహా.

ఓం నమోభగవతే త్ర్యంబకాయ శూలపాణయే రుద్రాయామృతమూర్తయే మాం జీవయ చంద్ర జటిలాయ త్రిపురాంతకాయ హాం హ్రీం రుద్రాయ ఋగ్ యజు స్సామ లోపాయఅగ్ని త్రితయాయ జ్వల జ్వల, ప్రజ్వల ప్రజ్వల మాం రక్ష రక్ష, అఘోరాస్త్రాయ హుం ఫట్ స్వాహా.

విధానం : భస్మాభిషేకం-సర్వలింగ స్థాపనమంత్రం చదువుతూ నిమ్మకాయలతో అర్చించాలి. గుమ్మడికాయ నివేదించాలి. పూజానంతరం వీధి గుమ్మంలో గుమ్మడికాయ బలి ఇచ్చి నిమ్మకాయలు ద్వారబంధానికి కట్టాలి.

ఫలం : గాలి, ధూళి, దృష్టి దోషాలు తొలగిపోతాయి. భూత భేతాళాదులు ఈ మంత్ర శక్తివలన తప్పక తొలగును.

17. మహాపాశుపతం :

"ఓం క్రాం క్రీం క్రోం ధ్రుం కఏఈలహ్రీం నమశ్శంభవేచ మయోభవేచ నమః శంకరాయచ మయస్కరాయచ నమః శివాయచ శివతరాయచ."

విధానం : పంచగవ్య అభిషేకం, బిల్వదళ అర్చన, మారేడు పండ్లు నివేదన.
ఫలం : సర్వకార్యసిద్ధి, సర్వసుఖలబ్ధి. దీనిని నేను అనేకసార్లు విజయవంతంగా ప్రయోగించి చూచాను.

18. రోగనివారణ పాశుపతం :

"ఓం జూం సః సః జూం ఓం గణపతయే వరవరద ఓం జూం సః సర్వరోగాన్ హరహర సః జూం ఓం స్వాహా."

విధానం : దూర్వాజల అభిషేకం, (నీటిలో గరికవేస్తే అది దూర్వాజలం అవుతుంది.) గణేశ అష్టోత్తర పత్రపూజ, లడ్డూ నివేదన.

ఫలం : సర్వ అనారోగ్య నివారణ. శ్వేతార్క గణపతికి అభిషేకించిన జలం (బజారులో దొరికేవి ప్రామాణిక శ్వేతార్క గణపతులు కావు) త్రాగటంవల్ల అనారోగ్యాలు దూరమవుతాయి.

19. ఋణవిమోచన పాశుపతం :

"అనృణా అస్మిన్ననృణాః పరస్మిగ్గ్‌స్తృతీయే లోకే అనృణాశ్యామ ।
యే దేవయానా ఉత పితృయాణా సర్వాన్పథో అనృణా ఆక్షియేమ॥"

విధానం : చెరుకురసంతో అభిషేకం, వాకుడు పూలతోపూజ, ఆవునెయ్యి నైవేద్యం.

ఫలం : ఋణవిమోచన. ఒకరోజు అన్నం తినకపోయినా ఫరవాలేదు, ఆనందంగా ఉపవాసమైనా ఉండవచ్చుగానీ అప్పుల వారు ఇంటిగడప తొక్కకపోతేచాలు అనుకునేవారు ఈలోకంలో చాలామంది ఉన్నారు. కానీ ఇలా అనుకుంటూ కూడా తప్పని పరిస్థితిలో అప్పుచేయడం దానివడ్డీ పాపంలాగా పెరిగిపోతూ ఉంటే తీర్చలేక అవస్థపడటం కూడా జరుగుతూ ఉంటుంది. ఆ అప్పు తీర్చడానికి మళ్ళీ అప్పు....ఇక దీనికి అంతమేది ? ఈ సమస్యలను ఇక్కడితో ఆపడానికే ఈ పాశుపత ప్రయోగం. మరి సామాజికంగా అప్పులేనివారు దీనిని ప్రయోగిస్తే ఏమౌతుంది ? అప్పుడు వారికి ఈ లోకంలో ఉండే ఋణం తీరిపోయి ముక్తి పొందుతారు. మనిషికి అన్ని బాధల కన్నా ఋణబాధ మిన్న. అది యీ మంత్ర జపమూలమున తొలగును.

20. సుబ్రహ్మణ్య పాశుపతం :

"ఓం శ్రీం హ్రీం క్లీం సౌః శరవణ భవ వభణవరశ, సౌః క్లీం హ్రీం శ్రీం ఓం"

విధానం : పొడి విభూతితో; అష్టగంధంతో అభిషేకం - సుబ్రహ్మణ్య అష్టోత్తర శతనామ పూజ, 21 దీపాలతో అలంకరణ, కుంకుమపూవు, జాజికాయ, జాపత్రి, గోరోచనం, జీడిపప్పు, కిస్‌మిస్, యాలకులతో చేసిన లడ్డూ నివేదన.

ఫలం : కుజదోష నివారణ. లగ్నంలో కుజుడు ఉంటే చతుర్థాన్ని, సప్తమాన్ని, అష్టమాన్ని, వీక్షిస్తాడు. అందువల్ల తరచు ఆక్సిడెంట్లు అవుతూ ఉండటం, ఆరోగ్యం బాగుండకపోవడం వివాహం ఆలస్యమవడం జరగవచ్చు. చతుర్థంలో కుజుడుంటే కూడా వాహన ప్రమాదాలు అవుతూ ఉండటం, వివాహం ఆలస్యమవడం, చేసే ఉద్యోగంలో సమస్యలు రావడం జరగవచ్చు. ద్వితీయంలో లేక పంచమంలో కుజుడుంటే సంతానం కలగకపోవచ్చు. ఇలా కుజదోషాలు అనేక రకాలు ఉంటాయి. ఈ దోషాలలో ఏది ఉన్నా మంగళగ్రహ అధిష్ఠానదేవత అయిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అనుగ్రహంతో ఈ దోషం నుండి బైటికిరావచ్చు. అందుకే ఈ సుబ్రహ్మణ్య

పాశుపత ప్రయోగం. ఏరకమగు కుజదోషమైనా దీనిజపము వలన సంతానము కలుగును.

21. సౌర పాశుపతం :

"ఓం హ్రీం ఘృణి సూర్య ఆదిత్యః శ్రీం"

విధానం : తేనె, నెయ్యి, ద్రాక్షరసంతో అభిషేకం 108 లేదా 12 తామరపూలతో అర్చన, మండలం రోజుల తరువాత ఆవునెయ్యి, పటికబెల్లం, చెరుకుముక్కలు, తేనెతో 5,200 సార్లు పై మంత్రంతో ఆహుతులు ఇవ్వాలి.

ఫలం : అన్ని నేత్రదోషాలు, అంధత్వం తొలగిపోతుంది. ముఖ్యముగా యీ మంత్ర జపము నేత్రారోగ్యము నిచ్చును.

22. శ్రీ సౌభాగ్య విద్యేశ్వరీ పాశుపతం :

"ఆం హ్రీం క్రోం ఏహి పరమేశ్వరీ స్వాహా"

విధానం : స్ఫటిక మహామేరు శ్రీచక్రానికి పంచామృతాభిషేకం, గౌరీ లేదా త్రిపుర సుందరీ అష్టోత్తరశత కుంకుమార్చన, పచ్చిశనగలు, అరటిపండ్లు, పులిహోర నైవేద్యం - 40 రోజులు తరువాత 12 మంది సువాసినులను పూజించి, వారికి బట్టలు, పసుపు కుంకుమలు, గాజులు, భోజనం పెట్టాలి.

ఫలం : సౌభాగ్యవృద్ధి. స్త్రీలకు అన్ని విధాల సౌభాగ్యములను సమకూర్చును.

23. కార్తికేయ పాశుపతం :

"ఓం శ్రీం హ్రీం క్లీం ఐం ఈం ణం స్వాం శరవణభవాయ దేహిమే తనయం స్వాహా."

విధానం : కుజదోషం వల్ల సంతానం కలగనివారు, ఆవుపాలతో బంగారు పడగను అభిషేకించి, ఏడురకాల ఆహారపదార్థాలు నైవేద్యం పెట్టి కనీసం ఏడుగురికి భోజనం పెట్టాలి.

ఫలం : సంతాన ప్రాప్తి. ఎక్కువగా కుజ దోషము గలవారికీ సంతానము కలగదు. ఈ మంత్ర జపము కుజదోషాన్ని పోగొట్టి తప్పక సంతానాన్ని కలుగజేయును.

సర్వాంగ రోగ నివారణ పాశుపతాలు

24. శిరోపాశు పతం :

"అక్షిభ్యాం తే నాసికాభ్యాం కర్ణాభ్యాం చుబుకా దధి ।
యక్ష్మం శీర్షం మస్తిష్కా జ్జిహ్వాయా వివృహామి తే ॥"

విధానం : మూలికారసాల అభిషేకం, కొబ్బరికాయ నైవేద్యం మారేడు దళపూజ.

ఫలం : కండ్లు, ముక్కు, చెవులు, చిబుకం, తల, మెదడు, నాలుకకు సంబంధించిన అనారోగ్యాలు గాయాలు ఏమి ఉన్నా ఈ పాశుతపతం నివారిస్తుంది. ఈ మంత్ర జపము తలకు సంబంధించిన సర్వరోగాలను హరింపచేసి ఆరోగ్యమిచ్చును.

25. కంఠహస్త పాశుపతం :

"గ్రీవాభ్యస్తు ఉష్ణిహాభ్యః కీకసాభ్యో అనూక్యాత్ ।
యక్ష్మం దోషణ్య ఆమం సాభ్యాం బాహుభ్యాం వివృహామితే॥"

విధానం : పై విధంగానే.

ఫలం : గొంతు, తల, ఎముకలు, కీళ్లు, భుజాలు, చేతులు, ముంజేతులు గాయాలు, అనారోగ్యాలు తొలగించడానికి ఈ పాశుపతం...

26. హృదయ పాశుపతం :

"ఆన్త్రేభ్యస్తే గుదాభ్యో వనిష్ఠో హృదయాదధి ।
యక్ష్మ మతస్నాభ్యాం యక్నః ప్లాశిభ్యో వివృహామితే ॥

విధానం : పై విధంగానే

ఫలం : ప్రేవులు, మలద్వారం, పొత్తికడుపు, హృదయం, మూత్రపిండాలు, అండాలు, కడుపులోపలి భాగాల (లివర్, పాంక్రియాస్ మొ॥) అనారోగ్యాలు తొలగడానికి ఈ పాశుపతం.... పొట్టకు సంబంధించిన రోగాలు ఈ మంత్రము వలన నశించును.

27. పాద పాశుపతం :

"ఊరుభ్యాంతే అష్టివద్భ్యాం పార్ష్ణిభ్యాం ప్రపదాభ్యామ్ ।
యక్ష్మం శ్రోణిభ్యాం భాసదాద్భ్రంససో వివృహామితే ॥"

విధానం : పై విధంగానే

ఫలం : తొడలు, కీళ్లు, మోకాళ్లు, అరికాళ్లు, నడుము యొక్క వెనుక, లోపలిభాగాల గాయాలు, అనారోగ్యాలు తొలగడానికి ఈ పాశుపతం. మోకాళ్లకు తొడల భాగాలకు గల సర్వరోగహారిణి యీ మంత్రము.

28. రోమ పాశుపతం :

"మేహనాద్వనంకరణా ల్లోమభ్యస్తే నఖేభ్యః ।
యక్ష్మం సర్వస్మాదాత్మ నస్తమిదం వివృహామితే॥"

విధానం : పై విధంగానే

ఫలం : జననేంద్రియం (అన్ని V.D.R.L.'S), (మూత్రకోశం, మూత్ర పిండాలలో రాళ్లు, Functional disorders etc), వెంద్రుకలు (జుట్టురాలడం, తెల్లబడటం) గోళ్లు (పుచ్చిపోవడం) మొ॥ గాయాలు, అనారోగ్యాలు తొలగడానకి ఈ పాశుపతం. ఈ పాశుపత మంత్రము పాశుపతాస్త్రమువలె మూత్రపిండవ్యాధులను తొలగించును.

29. సర్వాంగ పాశుపతం :

"అఙ్గాదఙ్గాల్లోమ్నో లోమ్నో జాతం పర్వణి పర్వణి ।
యక్ష్మం సర్వస్మాదాత్మనస్తమిదం వివృహామితే॥"

విధానం : పై విధంగానే

ఫలం : ప్రతి అంగం - వెంద్రుకనుండి, వ్యాధి ప్రవేశించే వేలు నుండి, అన్ని అవయవాలు నుండి వ్యాధిని పారద్రోలే పాశుపతమిది.

30. వ్యవసాయ పాశుపతం :

"యత్ తే భూమే విఖనామి క్షిప్రం తదపి రోహతు ।
మా తే మర్మ విమృగ్వరి మా తే హృదయమర్పిపమ్ ॥"

విధానం : వ్యవసాయపు భూములలో 108 కడవల జలంతో అభిషేకించాలి. పండించ దలచిన ధాన్యంతో అర్చన, అదే ధాన్యంతో వండిన వంట నివేదన.

ఫలం : వ్యవసాయంలో అధిక దిగుబడులు.

31. అగ్ని పాశుపతం :

"అగ్నిమీళే పురోహితం యజ్ఞస్య దేవమృత్విజమ్ ।
హోతారం రత్నధాతమమ్"

విధానం : మేకపాలతో అభిషేకం, మేకపాలతో వండిన పాయసం నైవేద్యం, ఎఱ్ఱని పూలతో అర్చన.

ఫలం : రత్న సంచయం జరుగుతుంది. ఈ మంత్రము సర్వ వ్యసనాల నుండి దూరము గావిస్తుంది.

32. శుద్ధి పాశుపతం :

"అత్యశనా దతిపానా ద్యచ్చ ఉగ్రాత్ ప్రతిగ్రహాత్ ।
తన్నో వరుణో రాజా పాణినా హ్యవమర్శతు"

విధానం : మూలికారసాల అభిషేకం - పనసపండు నివేదన - తెల్లజిల్లేడు పూలతో అర్చన.

ఫలం : త్రాగుడు మొ॥ దుర్వ్యసనాల నుండి ముక్తి. దానాలు పట్టడం వల్ల వచ్చే దోషాలు నుండి విముక్తి. (ధానాలు పట్టే వారు రోజూ ఈ పాశుపతం చేయాలి.)

33. త్రికరణ శుద్ధి పాశుపతం :

"యన్మే మనసా వాచా కర్మణా వా దుష్కృతమ్ కృతమ్ ।
తన్న ఇంద్రో వరుణో బృహస్పతి స్సవితా చ పునన్తు పునః పునః॥

విధానం : దానిమ్మ, ద్రాక్ష, కమలాపండ్ల రసాలతో అభిషేకం, ఇప్పపూలతో అర్చన, జాజికాయ, జాపత్రి, కుంకుమపూవు, ఏలక్కాయ, జీడిపప్పు మొదలైనవి వేసిన పాయస నైవేద్యం.

ఫలం : పాప విమోచనం. (ప్రతి సాధకుడు ఈ పాశుపతాన్ని ప్రతిరోజూ అనుష్ఠించాలి. ఈ భూమిమీద జన్మకు కారణం పాపమే, తెలిసిగానీ, తెలియకగానీ, మనమంతా ప్రతిక్షణం పాపం చేస్తూనేఉన్నాము.)

34. కుటుంబ పాశుపతం :

"సహనావవతు। సహనౌభునక్తు। సహవీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మావిద్విషావహై॥

విధానం : దానిమ్మరసంతో అభిషేకం, అనాసపండు నైవేద్యం లింగమల్లె పూలతో అర్చన.

ఫలం : కుటుంబాలు, సంస్థలలోని వ్యక్తుల సఖ్యత. కుటుంబాలు, సమాజంలో శాంతి సౌభాగ్యాలు నిలిచి ఉండాలంటే ప్రతివ్యక్తి ఈ పాశుపతాన్ని నిత్యం అనుష్ఠించాలి.

35. శివ సూర్య పాశుపతం :

"ఉతైనం గోపా అదృశ న్నుదహార్యః
ఉతైనం విశ్వాభూతాని సదృష్టో మృడయాతి నః"

విధానం : మూలికారసాలు, కొబ్బరినీళ్ళతో అభిషేకం, కమలపుష్పాలతో అర్చన, గోక్షీరాన్న నివేదన.

ఫలం : సర్వనేత్రారోగ నిర్మూలన, దివ్యదృష్టి, సాక్షిత్వ ప్రాప్తి. సర్వేంద్రి యాణాం నయనం ప్రధానం. మన చూపులో పవిత్రత సిద్ధంచాలంటే ఈ పాశుపతం అనుష్ఠించాలి.

36. కష్టనివారణ పాశుపతం :

"ప్రముంచ ధన్వనస్త్వముభయోరార్త్ని యోర్జ్యాం ।
యాశ్చతే హస్త ఇషవః పరాతా భగవోవప॥"

విధానం : పంచగవ్యాలతో అభిషేకం, గుమ్మడికాయ నివేదన, తంగేడు, గునుగు పూలతో అర్చన.

ఫలం : కష్టనివారణ. మన కష్టాల పట్టిక చాలా పెద్దది. ఈరోజు ఈ పాశుపతం అనుష్ఠించండి. కనీసం ఈ రోజు కన్నా కష్టాలు ఉండవు.

37. వాహన పాశుపతం :

**"అశ్వక్రాన్తే రథక్రాన్తే విష్ణుక్రాన్తే వసుంధరా ।
శిరసా ధారయిష్యామి రక్షస్వ మాం పదేపదే
ఓం నమో భగవతే రుద్రాయ, నమో రథేభ్యః రథపతిశ్చవో నమః"**

విధానం : పంచామృతాభిషేకం, నిమ్మకాయల నివేదన, బిల్వార్చన

ఫలం : వాహన (కారు,స్కూటరు మొ॥) ప్రాప్తి.

38. దత్త పాశుపతం :

"ఓం ద్రాం నమశ్శ్వభ్యశ్శ్వపతిభ్యశ్చవో నమః"

విధానం : అన్నాభిషేకం, గురుచరిత్ర పారాయణం, దత్త అష్టోత్తర పూజ, పులిహోర నివేదన, నాలుగు కుక్కలకు అభిషేకాన్నం తినిపించడం.

ఫలం : దత్త దర్శనం.

39. వామన పాశుపతం :

**"నమో హ్రస్వాయచ వామనాయచ, యో అస్కభాయదుత్తరగ్ం
సధస్థం విచిక్రమాణస్త్రేఉ_ధోరగాయః"**

విధానం : మండల అర్చన తరువాత బ్రాహ్మణ వటువును అర్చించి, దండం, యజ్ఞోపవీతం, గొడుగు, పాదుకలు, కమండలం దానంచేసి దక్షిణ సహిత భోజనం చేయించాలి.

ఫలం : వామనావతార దర్శనం

40. వేగపాశుపతం :

**"ఓం నమో భగవతే రుద్రాయ స్రోతస్యాయ చ.
శీఘ్రియాయ నమః "**

విధానం : నడుములోతు నీటి ప్రవాహంలో నిలుచుని పై మంత్రాన్ని రుద్ర సంపుటీకంలో జపించాలి.

ఫలం : జీవితంలో ఏ పని, లేదా ఏ సాధన అయినా లేక అనారోగ్యమైనా వేగంగా అనుకూలం కాకపోతే, దీనితో శీఘ్రంగా పూర్తిచేయవచ్చు.

41. సంగీత పాశుపతం :

"ఓంనమోభగవతే రుద్రాయ శ్రవాయ చ ప్రతిశ్రవాయ చ నమో భగవతి వీం వీణాయై మమ సంగీత విద్యాం ప్రయచ్ఛ స్వాహా"

విధానం : పై మంత్రపు సంపుటీక రుద్రాభిషేక అర్చనలు చేసి, "గీతం శ్రావయామి" అనే ఉపచార సమయంలో రుద్ర నమస్కార మంత్రం, సరస్వతీ మంత్రం ఘనపాఠాలు పారాయణం చేయాలి.

ఫలం : సంగీత విద్యలో ప్రావీణ్యత. ఈ మంత్ర జపము వలన సంగీత శాస్త్ర విద్యలో గొప్ప ప్రావీణ్యము సంపాదించిన వారగుదురు.

42. కీర్తి పాశుపతం :

"ఓం నమోభగవతే రుద్రాయ శ్రుతాయచ శ్రుత సేనాయచ"

విధానం : అష్టగంధ జలంతో అభిషేకం, సుగంధ పుష్పాలతో అర్చన, బాగా మగ్గిన పండ్ల నైవేద్యం.

ఫలం : పేరు ప్రఖ్యాతులు, కీర్తిప్రతిష్ఠలు లభిస్తాయి.

43. జలపాశుపతం :

"ఓం నమోభగవతే రుద్రాయ, కూప్యాయచ నమః "

విధానం : గంగాజలంతో అభిషేకం, జువ్విపూలతో అర్చన, బత్తాయి లేదా కమలాఫలాల నివేదన, పై (Y) ఆకారంలో ఉన్న జువ్వి కొమ్మను శివలింగంపై ఉంచి అర్చించాలి.

ఫలం : పై రెండు కాడలను రెండు చేతులతో పట్టుకొని ముందుకు సాగితే, భూగర్భంలో జలం ఉన్నచోట ఈ మిగిలిన క్రింది భాగం క్రిందికి వంగుతుంది. అక్కడ బావి (నుయ్యి) త్రవ్వుకుంటే నీరు లభిస్తుంది.

44. వాయు పాశుపతం :

"ఓం నమో భగవతే రుద్రాయ వాత్యాయ, ఆవాయవ్యయా వాయవ్యా॥ ఆయవాయవ్యా వాయవ్యా॥ ఆవోర్వాయయయా వాయువ్యోం యం హుం ఫట్"

విధానం : పవమాన సూక్తంతో అభిమంత్రించిన జలంతో అభిషేకం చేసి, సుగంధ పుష్పాలతో అర్చించి, రేగుపండ్లు నివేదన చేయాలి.

ఫలం : వాయు శూల(Gastro Enteritis కు సంబంధించిన జబ్బులు),ఆస్తమా మొ॥ శ్వాసరోగాలు నయమయి, జీవిసంస్కారాలు పవిత్రమౌతాయి. దీని వలన ఉబ్బస రోగాలు నయమగును.

45. వాస్తు పాశుపతం :

"ఓం నమో భగవతే రుద్రాయ వాస్తవ్యాయచ వాస్తుపాయచ"

విధానం : బ్రహ్మయంత్రం, మత్స్యయంత్రం, కూర్మయంత్రం, అష్టదిగ్బంధన, వాస్తుపురుష యంత్రాలు తీసుకొని, పంచగవ్యాలతో శుద్ధిచేసి ప్రాణ ప్రతిష్ఠచేసి మండలం రోజులు పై మంత్రం రుద్ర సంపుటీకంలో అభిషేకించి, మండలం రోజులు అర్చించి, ఈశాన్యంలో చిన్నగుంట త్రవ్వి కూర్మయంత్రాన్ని ఉంచాలి. ఈ శాన్యం గోడకు మత్స్యయంత్రాన్ని ఉంచాలి. బీరువాలో ధనం ఉంచేచోట అష్టదిక్‌బంధన యంత్రం ఉంచాలి, పూజాస్థానంలో బ్రహ్మయంత్రం, ఇంటికి దాదాపు మధ్యలో ఏదైనా గోడకు వాస్తు పురుషయంత్రం తగిలించాలి.

ఫలం : సమస్త వాస్తుదోష నివారణ. గృహమున ఎలాంటి వాస్తు దోషమున్నా యీ మంత్రము ఆ దోషాలన్నీ తొలగించును.

46. కాలభైరవ పాశుపతం :

"ఓం హం షం నం గం ఫం సం ఖం మహాకాలభైరవాయ ఏషాం పురుషాణా మేషాం పశూనాం మాభేర్మా ఉరోమో ఏషాం కించనా మమత్ నమః"

విధానం : మేకపాలతో అభిషేకం, గొంగళి ఆసనం, మేకపాలతో చేసిన పాయసం నైవేద్యం, గడ్డిపూలతో అర్చన.

ఫలం : కాలభైరవ దర్శనం, పశు సంపదవృద్ధి, పశువుల రోగ నివారణ.

47. ఆరోగ్య పాశుపతం :

"ఓం నమో భగవతే రుద్రాయ, యా తే రుద్ర శివా తనూశ్శివా విశ్వాహ భేషజీ । శివా రుద్రస్య భేషజీ తయానో మృడ జీవసే, దేహి సౌభాగ్యమారోగ్యం దేహిమే పరమం సుఖం నమః"

విధానం : మూలికారసాయనాలతో అభిషేకం, గులాబీ పూలతో అర్చన, మధురఫల నైవేద్యం.

ఫలం : ఆరోగ్య సౌఖ్యవృద్ధి. ఇది అనారోగ్యాలనన్నిటినీ తొలగించును.

48. ఉగ్రనరసింహపాశుపతం :

"ఓం శ్రీం క్ష్రౌం శ్రీం ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతో ముఖం, నృసింహం భీషణం భద్రం మృగన్న భీమముపహత్నుముగ్రమ్, మృత్యు మృత్యుం నమామ్యహం"

విధానం : బెల్లం పానకంతో అభిషేకం, వడపప్పు పానకం నైవేద్యం, తులసీ పత్రాలతో అర్చన.

ఫలం : నృసింహ దర్శనం (సాక్షాత్కారం)

49. నిత్యశివ దర్శన పాశుపతం :

"ఓం నమో భగవతే రుద్రాయ, పరమే వృక్ష ఆయుధన్నిధాయ కృత్తిం వసాన ఆచర పినాకం బిభ్రదాగహి"

విధానం : అన్నాభిషేకం. నువ్వులనూనె, కొబ్బరినూనె, వేరుశనగనూనె, ఆవనూనెలతో ఐదు దీపాలు దీపారాధన, తెల్లని, ఎర్రని, పచ్చని, నల్లని (నీలి) గులాబి రంగు పూలతో అర్చన; అరటి, మామిడి, జామ మొ॥ ఐదురకాల పండ్లు నైవేద్యం.

ఫలం : నిత్యం ఏదో ఒక రూపంలో శివుడు వెంట నడుస్తాడు.

50. సువర్ణ పాశుపతం :

"ఓం నమోభగవతే రుద్రాయ, వికిరిద విలోహిత నమస్తే అస్తు భగవః, ఆదిత్యవర్ణే తపసోஉధిజాతో వనస్పతిస్తవ వృక్షోஉథబిల్వః। తస్య ఫలాని తపసానుదంతు మాయాంతరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః"

విధానం : మారేడు చెట్టుకింద ఆవుపేడతో అలికి, గోమూత్రంతో అభిషేకించి, మారేడు దళాలతో లక్ష్మీ-శివ అష్టోత్తరాలతో అర్చించి, మారేడు పండ్లతో చేసిన హల్వా నైవేద్యం పెట్టాలి.

ఫలం : సువర్ణప్రాప్తి. ఇది బంగారమును లభింపచేయు మహామంత్రము.

51. అన్న పాశుపతం :

"ఓం రుద్రేభ్యో యే పృథివ్యాం యేஉన్తరిక్షే యేదివి యేషా మన్నం వాతో వర్షమిషవస్తేభ్యో నమః దేవస్యత్వా సవితుః ప్రసవే। అశ్వినోర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యామ్। సరస్వత్యై భైషజ్యేన। వీర్యాయాన్నాద్యా యాభిషిఞ్చామి॥"

విధానం : ఏడుసముద్రాలు లేదా ఏడు నదులలోని జలాలతో అభిషేకించి అన్నంతో అర్చించి,రోజూ అన్న నివేదన చేయాలి. మండలం తరువాత శక్తికొద్దీ అన్నదానం చేయాలి.

ఫలం : ఎన్ని లక్షలమందికైనా అన్నదానం చేయగల సామర్థ్యం లభిస్తుంది.

52. ఆయుః పాశుపతం :

"శతమన్య శరదో అంతి దేవాయత్రానశ్చక్రా జరసం తనూనామ్। పుత్రాసో యత్ర పితరో భవంతి మానో మధ్యరీరిషతాయుర్గంతోః॥"

విధానం : విభూతితో అభిషేకం, ఆవునెయ్యి అభిషేకం, రక్తపుష్పాలతో పూజ.

ఫలం : సుదీర్ఘ ఆయువు ప్రాప్తి.

53. మృత్యు నివారణ పాశుపతం :

"యేతే సహస్రమయుతం పాశామృత్యో మర్త్యాయ హంతవే తాన్ యజ్ఞస్య మాయయా సర్వానవ యజా మహే! మృత్యవేస్వాహా, మృత్యవేస్వాహా! ఓం నమో భగవతే రుద్రాయ విష్ణవే మృత్యుర్మే పాహి॥"

విధానం : పై విధంగానే

ఫలం : మృత్యునివారణ

54. శుభకామనా పాశుపతం :

"ఆనో భద్రాః క్రతవో యంతు విశ్వతోఽ దబ్ధాసో అపరీతాస ఉద్భిదః దేవానో యథా సదమిద్ వృధే అసన్న ప్రాయువో రక్షితారో దివేదివే ॥

విధానం : రోజూ ఏకాదశ రుద్రాలతో సంపుటీక పారాయణం. భౌతికమైన వస్తువులేవీ అవసరంలేదు.

ఫలం : వ్యక్తి మాటకు విలువ పెరుగుతుంది, అంతా ఆదరిస్తారు. తన ఆలోచనా విధానం కూడా మారుతుంది.

55. నిత్యావసర పాశుపతం :

"తన్నోవాతో మయోభువాతు భేషజం తన్మాతా పృథివీ తత్ పితా ద్యోః తద్ గ్రావాణః సోమసుతో మయోభువస్తవశ్వినా శృణుతం ధిష్ణ్యాయువమ్॥

విధానం : గోక్షీరాభిషేకం మరకత లింగంపైన, జిలేబీనివేదన, బాగా వికసించిన సుగంధ పుష్ప అర్చన.

ఫలం : నిత్యావసరాలైన ఆనందం, ఔషధం, ధనం, వీటిని సరిగ్గా ఉపయోగించగల బుద్ధి వికాసం లభిస్తాయి.

56. అగ్నిశమన పాశుపతం :

"తమీశానం జగతస్త స్థుషస్పతిం ధియం జిన్వమనసే హూమషే వయమ్। పూషా నో యథా వేదసామసద్ వృదే రక్షితా పాయురదబ్ధః స్వస్తయే"

విధానం : జలాభిషేకం, స్ఫటిక లింగంపై, తెల్లని పూలతో పూజ, గోక్షీర నివేదన.

ఫలం : అగ్నితత్వపు రాశులైన మేషసింహ,ధనస్ అధిపతులు కుజుడు, రవి, గురువులు లగ్నానికి రెండువైపుల (ద్వాదశ, ద్వితీయాలలో) వచ్చినపుడు, జీవికి అగ్ని ప్రమాదం జరిగే ప్రమాదం ఉంది. దాని నివారణకులేదా జీవితంలో కష్టాలు కాలాగ్ని లాగా దహిస్తున్నపుడు ఈ పాశుపతాన్ని వాడాలి.

57. దాంపత్య పాశుపతం :

"జాయాపత్యే మధుమతీం వాచం వదతు శాన్తిదమ్"

విధానం : రోజూ ఏకాదశ రుద్రాలతో సంపుటీక పారాయణం, శక్తికొద్దీ దంపతులకు అన్నవస్త్రదానం (మండలం తరువాత) భౌతిక పూజాద్రవ్యాలు అవసరంలేదు.

ఫలం : సుఖవంతమైన దాంపత్య జీవితం

58. తనయ పాశుపతం :

"అనువ్రతః పిత్రుః పుత్రో మాత్రా భవతు సన్మనాః ।"

విధానం : ఏకాదశ రుద్రాలతో సంపుటీక పారాయణం. 40 రోజుల తరువాత పేదవిద్యార్థులకు భోజనం, స్కూలుఫీజులు దానం చేయడం, భౌతిక పూజాద్రవ్యాలు అవసరంలేదు.

ఫలం : మాట వినని పిల్లలు దారికి వస్తారు.

59. సోదర సోదరీ పాశుపతం :

"మా భ్రాతా భ్రాతరం ద్విక్ష న్మా స్వసారముత స్వసా।
సమ్యఞ్చః సవ్రతా భూత్వా వాచం వదతు భద్రయా॥"

విధానం : ఏకాదశ రుద్రాలతో సంపుటీక పారాయణం, 40 రోజుల తరువాత బీదపిల్లలకు అన్నవస్త్రదానం.

ఫలం : అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య సఖ్యత. దీని వలన గొప్పగా కుటుంబ సఖ్యత యేర్పడును.

60. సమాజ పాశుపతం :

"సమానీ ప్రవాసహవోఽన్న భాగః సమానే యోక్త్రే సహవోయునజ్మి ।
సమ్యఞ్చోగ్నిం సపర్యతారా నాభిమివాభితః"

విధానం : ఏకాదశ రుద్రాలతో గ్రామ శివాలయంలో నిత్యాభిషేకం, 40 రోజుల తరువాత గ్రామంలో వారంతా కలిసి భగవంతుడికి నివేదించిన అన్నాన్ని సహపంక్తి భోజనం చేయాలి.

ఫలం : నవసమాజ నిర్మాణం – స్పర్థరహితమైన సమాజ సహజీవనం.

61. సామరస్య పాశుపతం :

"సమానీవ ఆకూతిః సమానా హృదాయాని వః ।
సమాన మస్తు వో మనో యథా వః సు సహాసతీ॥"

విధానం : ఏకాదశ రుద్రాలతో సంపుటీక పారాయణం, 40 రోజుల తరువాత అంతా కలిసి నివేదిత ప్రసాదాన్ని స్వీకరించడం.

ఫలం : ఏక సంకల్పాలు, ఏకభావాలు, ఏకచింతన, సామరస్యత సిద్ధిస్తాయి.

62. కాల పాశుపతం :

"పూర్ణ కుంభోఽధి కాల ఆహితస్తం వై పశ్యామో బహుధానుసన్తమ్।"

విధానం : రోజూ ఏకాదశ రుద్రాలతో సంపుటీక పారాయణం. 40 రోజుల తరువాత ఆలయంలో అభిషేక అర్చనలు, కూష్మాండం (గుమ్మడికాయ) బలి.

ఫలితం : కాలస్వరూపం అవగతమై, మృత్యుభయం తొలగి, కర్తవ్య పాలనలోనూ నిత్యసాధనలోనూ మునిగిపోవడం.

63. దుస్స్వప్న నాశక పాశుపతం :

"సహస్ర పరమాదేవీ శతమూలా శతాంకురా।
సర్వగ్ం హరతు మే పాపం దూర్వా దుస్స్వప్ననాశినీ॥"

విధానం : దూర్వా జలాభిషేకం, దూర్వలతో అర్చన, పెరుగన్నం నివేదన.

ఫలం : దుస్స్వప్నాలు దూరమౌతాయి.

64. ఇష్టికా పాశుపతం :

"యా శతేన ప్రతనోషి సహస్రేణ విరోహసి।
తస్యాస్తే దేవీష్టకే విధేమహ విషా వయమ్॥"

విధానం : నిత్య సంపుటీక పారాయణ, మండలం తరువాత హవనం, ఆవునేతితో ఆహుతులు

ఫలం : ఇచ్ఛాప్రాప్తి, దీర్ఘాయువు.

65. భూ పాశుపతం :

"భూమిర్ధేనుర్ధరణీ లోకధారిణీ।
ఉద్ధృతాఽసి వరాహేణ కృష్ణేన శతబాహునా॥"

విధానం : నిత్య సంపుటీక పారాయణ, మృత్తిక లింగార్చన, మట్టి కుండలో వండిన అన్నం నివేదన.

ఫలం : సమస్త కామితార్థాలు తీరుతాయి. దీని వలన సమస్త కోరికలూ తప్పక సిద్ధించును.

66. పుష్టి పాశుపతం :

"మృత్తికే బ్రహ్మదత్తాఽసి కాశ్యపేనాభిమన్త్రితా।
మృత్తికే దేహిమే పుష్టిం త్వయి సర్వం ప్రతిష్ఠితమ్॥"

విధానం : ఆవుపేడ, గోమూత్రం, పుట్టమన్ను కలిపి శరీరానికీ పూసుకుంటూ పారాయణ చేయాలి (బ్రాహ్మీముహూర్తంలో)

ఫలం : శారీరక మానసిక పుష్టి.

67. మృత్తికా పాశుపతం :

"మృత్తికే హనమే పాపం యన్మయా దుష్కృతం కృతమ్।
మృత్తికే ప్రతిష్ఠితే సర్వం తన్మే నిర్ణుద మృత్తికే।
తయా హతేన పాపేన గచ్ఛామి పరమాం గతిమ్।"

విధానం : మృత్తిక, ఆవుపేడ, గోమూత్రం కలిపి శివలింగం చేసి, సంపుటీక పారాయణలో గోమూత్ర ప్రోక్షణ అర్చన.

ఫలం : పాప నివృత్తి, ముక్తి.

68. పితృ పాశుపతం :

"ఇమం యమప్రస్తర మాహిసీ
దాజ్గిరోభిః పితృభి స్సంవిదానః॥"

విధానం : అన్నాభిషేకం - ఏకాదశ రుద్రాలతో పిత్రామావాస్య- లేదా పితృ పక్షాలలో రోజూ ఒక రుద్రంతో అభిషేకం చేసి ఆ అన్నాన్ని కాకులకు లేదా చేపలకు లేదా నల్ల ఆవుకు తినిపించాలి.

ఫలం : పితృదోష నివారణ

69. హుతాశన పాశుపతం :

"యాతే అగ్నే రుద్రియా తనూస్తయం నః పాహి తస్యాస్తే స్వాహా॥"

విధానం : ఆవు నెయ్యితో అభిషేకం - నేతితో చేసిన మధుర పదార్థాల నివేదన.

ఫలం : కష్టాలు, దుఃఖాలు అంతమౌతాయి.

70. ధన పాశుపతం :

"అగ్నేనయ సుపథా రాయే అస్మాన్।
విశ్వాని దేవ వయునాని విద్వాన్
యుయోధ్యస్మజ్జు హురాణమేనో
భూయిష్టాంతే నమ ఉక్తిం విధేమ॥"

విధానం : ఆవు నేతితో అభిషేకం - నేతితో చేసిన మధుర పదార్థాల నివేదన.

ఫలం : ధర్మ మార్గంలో ధనప్రాప్తి. సత్య ధర్మములతో అధిక సంపదలు దీని వలన కలుగును.

71. దుందుభీ పాశుపతం :

"ఉపశ్వాసయ పృథివీముతద్యాం।
పురుత్రాతే మనుతాం విష్ఠితం జగత్।
స దుందుభే సజూ రింద్రేణ దేవై
ర్దూరాద్దవీయో అపసేధ శత్రూన్॥"

విధానం : ఆవుపాలు, పెరుగుతో అభిషేకం, ఆవుపాలతో చేసిన నైవేద్యం.

ఫలం : మనశ్శాంతి, సమాజశాంతి, ధనప్రాప్తి.

కర్తవ్యం : ఈ సాధనలో సిద్ధిని పొందినవారు, 52 భైరవులలో ఎవరికైనా మందిరం నిర్మించి అక్కడ 24 గంటలు దుందుభీనాదం వినడే ఏర్పాట్లు చేయాలి.

72. కామనా పాశుపతం :

"మహీద్యోః పృథివీచన - ఇమా యజ్ఞం మిమేకతామ్
పిపృతానోభరీమభిః ॥"

విధానం : మృత్తిక లింగాన్ని, జలంతో ప్రోక్షించడం, కొబ్బరి బెల్లంతో చేసిన పదార్థం నైవేద్యం.

ఫలం : కోరికలు తీరుతాయి.

శ్రీ శివ పాశుపతాలు

73. ప్రాజాపత్య పంచాక్షరి :

"షేం శివాయ నమః"

విధానం : శివాలయంలో లేదా పూజాస్థలంలో శివలింగం ఎదురుగా కూర్చుని పై మంత్రం సంపుటీకంలో పదకొండుసార్లు రోజూ రుద్ర పారాయణం నలభై రోజులు చేయాలి. నలభై ఒకటవ రోజు పండ్ల రసాలు, కొబ్బరినీళ్ళతో అభిషేకించాలి.

ఫలం : దైవ దర్శనం.

74. సంతాన పంచాక్షరి :

"దేహే ఓం శిం శివాయోన్నమః"

విధానం : నలభై రోజులు గోమూత్రంతో ఈ మంత్ర సంపుటీక రుద్రాన్ని అభిషేకించాలి.

ఫలం : సంతాన ప్రాప్తి. మంచి సంతానము కలుగును.

75. నేత్ర పంచాక్షరి :

"తనుం శివాయోన్నమః"

విధానం-ఫలం : స్ఫటిక శివలింగంపై పై మంత్ర సంపుటీక రుద్రాన్ని సూర్య కాంతపుష్పనూనె (Sun Flower Oil) తో ఇరవై ఏడు రోజులు అభిషేకించి దానిని వంటలో వాడుకోడం వల్ల నేత్ర రుగ్మతలు తగ్గి దృష్టి బాగవుతుంది. నేత్ర రోగాలన్నీ మాయమగును.

76. విష్ణు పంచాక్షరి :

"వశీచ్ఛివాయోం"

విధానం-ఫలం : నలభై రోజులు ఆవుపాలతో సాలగ్రామాన్ని రుద్ర సంపుటీకంతో అభిషేకిస్తే మోక్షప్రాప్తి కలుగుతుంది.

77. దిగ్గజ పంచాక్షరి :

"లోకాయ శివాయ హ్రీం నమః"

విధానం-ఫలం : ఇరవై ఏడు రోజులు పంచగవ్యాలు (గోమూత్రం, గోమయం, గోక్షీరం, గోఘృతం, గోదధి, తేనె, చక్కెర, కొబ్బరినీరు) వెరసి ఎనిమిదింటితో రుద్ర సంపుటీకంతో అభిషేకిస్తే అన్ని దిక్కుల జయం కలుగుతుంది.

78. తురగ పంచాక్షరి :

"త్వం శివాయోం"

విధానం-ఫలం : పూర్వ కాలంలో అశ్వవృద్ధి (గుఱ్ఱాల వృద్ధి) కొరకు ఈ ప్రయోగం చేసేవారు. ప్రస్తుత కాలంలో కారు లేదా మోటారుసైకిల్ పొందటం కొరకు ఈ పాశుపతాన్ని ఉపయోగించవచ్చు. 40 రోజులు రుద్ర సంపుటీకంలో పై మంత్రాన్ని జపించడం వల్ల ఫలం లభిస్తుంది.

79. గంగా పంచాక్షరి :

"జీవ ఓం శివాయోం"

విధానం-ఫలం : 40 రోజులు గంగాజలంతో స్ఫటిక లింగాన్ని అభిషేకిస్తూ పై మంత్రాన్ని రుద్రసంపుటీకంలో పారాయణం చేయాలి. ఇష్ట దేవతా దర్శన ఫలం.

80. అగ్ని పంచాక్షరి :

"అగ్ని శివాయోం"

విధానం-ఫలం : అగ్నితత్త్వ రాశులైన మేషం, సింహం, ధనస్సులలో ఏదైనా లగ్నంగా గానీ రాశిగా గాని గల జాతకులకు, ఆయా రాశ్యాధిపతులైన కుజ, రవి, గురువులలో ఎవరైనా లగ్నంలో ఉన్నప్పుడు, లగ్నానికి ఇరువైపులా గోచారంలో (అంటే ద్వితీయ, వ్యయ స్థానాలలో) ఈ అగ్ని తత్త్వ గ్రహాలు వచ్చినప్పుడు ఒళ్ళు, ఇల్లు కాలడంలాంటి అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయి. ఇటువంటివేవీ జరగకుండా ఉండటం కొరకు, ఈ అగ్ని పంచాక్షరిని రుద్ర సంపుటీకంలో 40 రోజులు ఆవుపాలతో అభిషేకిస్తూ ఫలితాలు పొందవచ్చు.

81. అఘ నివారణ పంచాక్షరి :

"హ్రీం హ్రీం శివాయ హ్రీం హ్రీం"

విధానం-ఫలం : అఘం అంటే పాపం. 27 రోజులు గోమూత్రంతో పై మంత్ర సంపుటీక రుద్రపారాయణలో పాదరస లింగాన్ని అభిషేకించడం వల్ల సర్వ పాపాలు తొలగి దారిద్ర్యం వదలి, లక్ష్మి ప్రాప్తిస్తుంది. ఈ మంత్ర జపము వలన అఖండమైన లక్ష్మి ప్రాప్తించును.

82. ఆత్మ పంచాక్షరి :

"ఈశః హంసశ్శివాయోహం"

విధానం-ఫలం : 40 రోజులు ఈ పాశుపతాన్ని రుద్రసంపుటీకంలో నందికి ఎదురుగా కూర్చుని (శివాలయం గర్భగుడి తలుపులు మూసిన తరువాత) పారాయణం చేస్తే ఆత్మజ్ఞానం కలుగుతుంది.

83. మేఘ పంచాక్షరి :

"హాం ఈం ఓం థ్రుం శివాయ నమః"

విధానం-ఫలం : శివలింగాన్ని జలాధివాసం చేసి (నీటిలోముంచి) పై పాశుపత సంపుటీకంలో రుద్రపారాయణం చేయాలి. మేఘాలు ఆవరించి కావలసినంత వర్షం పడేవరకు పారాయణలు కొనసాగించాలి. ఈ శివలింగార్చన మంత్ర జపమువల్ల మహావర్షము కురియును.

84. వాయు పంచాక్షరి :

"హ్రీం రం శివ శివ ఓం"

విధానం-ఫలం : పంచలింగావరణాన్ని నిర్మించి (మధ్యలో ఒక శివలింగం, ఆ శివలింగానికి నాలుగు దిక్కులా నాలుగు శివలింగాలనుంచితే అది పంచలింగావరణ అని పిలువబడుతుంది) పంచగవ్యాలతో 40 రోజులు పై పాశుపత సంపుటిత రుద్రంతో అభిషేకిస్తే ప్రాణపోషణ జరుగుతుంది. వాయురోగాలు శమిస్తాయి (ఉబ్బసం, ఇస్నోఫిలియా మొ॥)

85. సిద్ధ పంచాక్షరి :

"యజ్ఞనావాశీమయ"

విధానం-ఫలం : ఏదైనా సాధన పూర్తి చేసిన తరువాత ఫలితం రాకపోతే పై పంచాక్షరిని రుద్రసంపుటీకంలో మార్జనం (అభిషేకం) చేసి ఫలితాన్ని పొందవచ్చు.

86. యజ్ఞ పంచాక్షరి :

"ఋత్వీ శివాయోం"

విధానం-ఫలం : ఏదైనా యజ్ఞం, యాగం, హవనం, హోమం చేసేటప్పుడు పై పాశుపత సంపుటీకంతో రుద్రపారాయణం చేయడం ద్వారా యజ్ఞ ఫలాన్ని సంపూర్ణంగా పొందవచ్చు.

87. పూజా పంచాక్షరి :

"హ్రాం హ్రీం హ్రూం ఓం నమశ్శివాయ నమశ్శివాయ"

విధానం-ఫలం : చాలా సంవత్సరాల నుండి ఏ దేవతనైనా ఉపాశిస్తూ పూజిస్తూ ఉన్నవారు, ఒకసారి పై పాశుపతాన్ని రుద్రసంపుటీకంతో జపిస్తే వెంటనే వారి పూజలకు ఫలితాన్ని లేదా ఇష్ట దైవ దర్శనాన్నే పొందవచ్చు.

88. సుందర పంచాక్షరి :

"క్లీం శిం శిం వాం వాం యం యం నమః"

విధానం-ఫలం : ఒక ప్రత్యేక వ్యక్తిని వశీకరించుకోవడానికి 40 రోజులు పై పాశుపతాన్ని రుద్రసంపుటీకంలో పారాయణం చేయవచ్చు. నైవేద్యంగా పెట్టిన పదార్థాన్ని ఆ వ్యక్తికి తినిపించడం వల్ల ఇది సాధ్యం అవుతుంది.

89. నిర్విష పంచాక్షరి :

"హ్రూం హ్రీం శివ శివ చరణ సదాశివానందం శివశివ నమోనమ"

విధానం-ఫలం : బండి గురిజాకు రసం, ఒక ఆకుకు రెండు మిరియాలు చొప్పున కలిపి ఈ మంత్రం సిద్ధించుకున్నవారు ప్రయోగిస్తే ఎటువంటి పాము విషమైనా దిగిపోతుంది. పై పాశుపతంలో సంపుటీకరించిన రుద్రపారాయణం 27 రోజులు పారాయణం చేసి దీనిని సిద్ధించుకోవచ్చు.

90. ప్రాణదాయక పంచాక్షరి :

"హ్రూం హ్రీం శివాయ ఓం నమః స్వాహా"

విధానం-ఫలం : 40 రోజులు పై పాశుపత రుద్రసంపుటీకాన్ని, ఒంటరిగా ఉన్న నంది (ఎదురుగా శివలింగం లేని) ఎదురుగా జపించడం లేదా నందిని అభిషేకించడం చేయవచ్చు. ఇలా మృతసంజీవనీ విద్య సిద్ధిస్తుంది. దీనితో అపమృత్యు రోగాలు నివారించవచ్చు, బలవన్మరణం చెంది ఇంకా ఇక్కడే తిరుగుతున్న ఆత్మలకు ముక్తినివ్వవచ్చు. (తమిళనాడులోని తిరుపొంగూరులో ఇది త్వరగా సిద్ధిస్తుంది)

91. ఖేచర పంచాక్షరి :

"ఖం ఖం శివాయ నమః"

విధానం-ఫలం : శూన్య శివాలయంలో (శివలింగం లేని ఆలయం) లేదా ఏదైనా కొండ శిఖరం మీద కూర్చుని ఈ పాశుపతం సంపుటీకరించిన రుద్రం పారాయణం

చేయడం వల్ల 40 రోజులలో ఆకాశగమన విద్య (గతజన్మ పుణ్యకర్మలు చాలా అవసరం) సిద్ధిస్తుంది. అల్పపుణ్యులు జీవితాంతం ఈ సాధన చేయగా ఏదో ఒక జన్మలో సిద్ధిస్తుంది. (చిదంబరంలో ఈ సిద్ధి సులభం) ఈ అభిషేకముచే ఆకాశమున ఎగరగల శక్తి వచ్చును.

92. ద్యూత పంచాక్షరి :

"ఓం హ హ ఓం నమశ్శివాయ"

విధానం-ఫలం : 27 రోజులు పై పాశుపతాన్ని రుద్రసంపుటీకంతో పారాయణం చేయడం వల్ల ద్యూతంలో (Gambling) విజయాన్ని పొందే శక్తి ప్రాప్తిస్తుంది.

93. విజ్ఞాన పంచాక్షరి :

"క్రౌం హం హం శివాయ ఓం నమః"

విధానం-ఫలం : 40 రోజులు రుద్రసంపుటీక పారాయణం చేయగా విజ్ఞాన ప్రాప్తి కలుగుతుంది.

94. సదాశివ పంచాక్షరి :

"మాయాం శోషయ శోషయ - సదాశివాయ నమః"

విధానం-ఫలం : 40 రోజులు రుద్రసంపుటీక పారాయణం చేయగా, మాయ అంతమై యదార్థం గోచరిస్తుంది. ఎటువంటి క్లిష్టమైన విషయాన్నైనా ఇట్టే విశ్లేషించగల సామర్థ్యం సిద్ధిస్తుంది.

95. విష్ణు పాశుపతం :

"రక్ష రక్ష హ్రీం శివాయ స్వాహా"

విధానం-ఫలం : 40 రోజుల రుద్రసంపుటీక పారాయణంలో విష్ణు మాయ అంతమౌతుంది.

96. పురుహూత పంచాక్షరి :

"మం మం మం శివాయ ఓం నమః"

విధానం-ఫలం : 27 రోజుల రుద్ర సంపుటీక పారాయణంలో సభావశ్యం జయం కలుగుతాయి. దీనివలన మహాసభలో గల వారందరూ వశమగుదురు.

97. విమర్శ పంచాక్షరి :

"హ్రేం శివాయ హుం నమః"

విధానం-ఫలం : 40 రోజులు పాదరస లింగాన్ని పచ్చి పాదరసంతో పై మంత్ర రుద్రసంపుటీకంలో అభిషేకిస్తే సకల విద్యాసిద్ధి కలుగుతుంది. దీనివలన సమస్త శాస్త్రవిద్యలు కరతలామలకాలగును.

98. సర్వ పంచాక్షరి :

"అం హం నం మం మవాయ నశి"

విధానం-ఫలం : 40 రోజులు పై పాశుపత సంపుటీక రుద్రాన్ని జపించడం వల్ల శత్రునాశనం చేయగల ఖడ్గం లభిస్తుంది.

99. సత్య పంచాక్షరి :

"ఓం నం శివాయ నమః"

విధానం-ఫలం : మండలం రోజులు పై పాశుపతాన్ని రుద్రసంపుటీకంలో పారాయణం చేస్తే భవిష్యత్తులో జరగబోయే విషయాలు తెలుస్తాయి. దీని మూలాన ముందు జరగబోవు కార్యక్రమాలన్నీ తెలియును.

100. శరభ పంచాక్షరి :

"ఓం ఖస్ ఫ్రేం శివాయ నమః ఓం"

విధానం-ఫలం : మండలం రోజులు పై పాశుపతాన్ని రుద్ర సంపుటీకంలో పారాయణం చేస్తే పాతాళగమన శక్తి కలుగుతుంది.

101. విశ్వ పంచాక్షరి :

"వం శివాయ నమః"

విధానం-ఫలం : మండలం రోజులు పై పాశుపతాన్ని రుద్ర సంపుటీకంలో పారాయణం చేస్తే అదృశ్యీకరణ శక్తి కలుగుతుంది. దీనివలన ఎవరికీ కానుపించని కామగమన శక్తివచ్చును.

102. గరుడ పంచాక్షరి :

"గం గం ఆ ఆ నమశ్శివాయ"

విధానం-ఫలం : మండలం రోజులు పై పాశుపతాన్ని సాలగ్రామంపై రుద్ర సంపుటీకంలో పంచగవ్యాలతో అభిషేకిస్తే సర్వ విష నాశక శక్తి లభిస్తుంది. ఆ తరువాత వారు జలం మంత్రించి ఇచ్చినా విషం దిగిపోతుంది. దీనివలన ఎటువంటి సర్పవిషమైనా దిగిపోవును.

